ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం 16 ఆగస్టు 2017 పేజీలు 16

మహనీయుల త్యాగాలే స్ఫూర్తి

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈనాడు-నెల్లూరు

దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన ఎందరో మహనీయుల స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం కావాల్సిన తరుణం ఆసన్నమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతతో అన్ని రంగాలను సమన్వయం చేయటానికి ఏడు మిషన్లు.. అయిదు గ్రిడ్లను ప్రభుత్వం చేపట్టింది. గ్రామాలు.. పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటానికి జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఆదర్శగ్రామాలు.. పట్టణాలుగా రూపుదిద్దుతున్నాం. కరవు రహితంగా జిల్లాను తీర్చిదిద్దటానికి నీరు-చెట్టు కార్యక్రమం.. ఉపాధి హామీ పథకం ద్వారా భూగర్భ జలాలను పెంచటానికి రైతు భూముల్లో నీటి కుంటలను నిర్మిస్తున్నాం. ప్రజలే ముందు అనే నినాదంతో ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పథకాల అమలు గురించి తెలుసుకోటానికి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లను గ్రామాలకు పంపేలా పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రవేశపట్టాం'అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి ఉద్ఘాటించారు. స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఉదయం పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం

... మిగతా 7లో



తిరుపతిలో సీఎం చేతులమీదుగా అవార్డు అందుకున్న నెల్లూరు స్పెషల్ బ్రాంచి ఎస్సై షేక్ షఫీ అహ్మద్



ప్రసంగిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



స్వాతంత్ర్య సమరయోధుడు దేవదానానికి సన్మానం



పోలీసు కవాతు మైదానంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు





జెండాను ఎగురవేసి..

గౌరవ వందనం స్వీకరిస్తూ..

చుక్కల్లో చిక్కులు

క్రమబద్ధీకరణకు జిల్లా స్థాయి కమిటీ
చుక్కల భూములున్న 58 వేల మంది రైతులకు ప్రయోజనం

గ్రామాల్లో కొందరు రైతులకు రెవెన్యూ రికార్డుల పరంగా ఇబ్బందులున్న చుక్కల భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసింది. ఇందుకుగాను జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడంతో ఇప్పటి వరకు ఈ భూముల ద్వారా ఇబ్బందులు పడుతున్న సుమారు 58 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం కలిగింది. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న ఈ భూములకు ప్రభుత్వ నిర్ణయంతో పూర్తిస్థాయి యాజమాన్యపు హక్కులు పొందే అవకాశం కలిగింది



నేలటూరులో చుక్కల భూమి

నాయుడుపేట, ముత్తుకూరు-న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా 13.15 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో 7.62 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. వారసత్వంగా, కొనుగోలు చేసి పంటలు సాగు చేస్తున్న 40 శాతం మంది రైతుల భూములకు సంబంధించిన యాజమాన్యపు హక్కులు సక్రమంగా లేవు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో పట్టాదారులు చనిపోయి ఉంటే వారసుల పేర్లు రికార్డుల్లో నమోదు కాక పోవడం, కొన్నేళ్ల కిందట అగ్రిమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన భూములను సెటిల్‌మెంటు చేసుకోకపోవడం వంటి సమస్యలు అధికంగా ఉండటంతో వారందరికీ రెవెన్యూ శాఖ రికార్డుల ప్రక్షాళన పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టింది. ప్రైవేటు భూముల అమ్మకాలు, కొనుగోలు పత్రాలు సరిగా లేక పోవడం పక్కన పెడితే 1916లో రీసెర్వే, సెటిల్‌మెంట్ నిర్వహించిన సందర్భంగా ఎస్టేట్, ఇనాం, ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని భూముల రికార్డులు సరిగా లేక పోవడంతో వీటి సర్వే నెంబర్లకు దగ్గర చుక్కల భూమిగా గుర్తుపెట్టి వదిలేశారు. ఒక విధంగా వీటిని ప్రభుత్వ అధీనంలో ఉండే భూములుగానే ఇప్పటి వరకు గుర్తించడం జరిగింది.

చుక్కల భూములను రైతులు పంటలు సాగుచేస్తూ అనుభవదారులుగా ఉన్నప్పటికీ వీటి మీద యాజమాన్యపు హక్కులు మాత్రం లేవు. భూములను ఇతరులకు విక్రయించాలన్నా , వ్యవసాయశాఖ ఇచ్చే రాయితీ, పంట రుణాలు పొందాలన్నా రైతులు కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో ముత్తూకూరు, నాయుడుపేట, చిల్లకూరు, పెళ్లకూరు, తడ, కొడవలూరు

... మిగతా 2లో

మద్యం దుకాణ స్థల మార్పిడికి ఎమ్మెల్యే హామీ

ఆందోళన విరమించిన గ్రామస్థులు



ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న పరికోట మహిళలు

కలిగిరి, న్యూస్‌టుడే: పరికోట గ్రామంలో ఏర్పాటు చేయదలచిన ప్రభుత్వ మద్యం దుకాణాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఊరికి దూరంగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటానని ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. కలిగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పరికోట గ్రామస్థులు మద్యం దుకాణం సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. తమ గ్రామంలో మద్యం దుకాణం వద్దన్నారు. దుకాణం ఏర్పాటు చేస్తే వచ్చే సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. వ్యాపారులు దుకాణం ఏర్పాటుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని, తాము అడ్డుకుంటున్నామంటూ సమస్యను ఆయనకు వివరించారు. తమ గ్రామంలో మద్యం దుకాణం లేకుండా చూడాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఊరికి దూరంగా దుకాణం ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు సూచిస్తామన్నారు. అనంతరం మంగళవారం సాయంత్రం ఆయన పరికోట గ్రామం మీదుగా శిద్ధనకొండూరు వెళ్తూ మద్యం దుకాణం ఏర్పాటు చేయదలచిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ కూడా ఆయనకు స్థానికులు సమస్యను వివరించి, గ్రామ పరిసరాల్లో దుకాణం ఏర్పాటు చేయనీయకుండా సహకరించాలని కోరారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మద్యం విక్రయాలు గ్రామ పరిసరాల్లో లేకుండా చర్యలు చేపడతామన్నారు. అప్పటివరకు మద్యం అమ్మకుండా లోపలే ఉంచి సీజ్ చేయిస్తామని చెప్పారు. గ్రామంలో అమ్మకాలు ఉండవన్నారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. వెంటనే గ్రామానికి దూరంగా దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు చేసుకోవాలని వ్యాపారులకు సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో స్థానికులు ఆందోళన విరమించారు.

ముఖ పుస్తక పరిచయం

చెన్నై నుంచి సంగానికి వచ్చిన ప్రేమికురాలు

సంగం, న్యూస్‌టుడే : ముఖ పుస్తక(ఫేస్‌బుక్) పరిచయంతో ఒక యువతి తన ప్రేమికుడిని వెదుక్కొంటూ సంగానికి వచ్చారు. ఈ ప్రేమికుడు మైనర్ బాలుడు కావడం విశేషం. ఈ సంఘటనపై తమిళనాడు రాష్ట్రంలో కేసు నమోదయింది. చివరకు సంగం పోలీసులు వీరిద్దరినీ వారి పెద్దల సాయంతో ఎవరి ఇళ్లకు వారిని పంపారు. సంగానికి చెందిన ఒక విద్యార్థి బుచ్చిరెడ్డిపాళెంలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో అక్కడ తోటి విద్యార్థులతో వివాదం జరిగింది. దీంతో ఈ విద్యార్థి కళాశాలకు వెళ్లడం మానుకున్నాడు. ఆ సమయంలో తన చరవాణి ద్వారా ముఖ పుస్తకంలో చెన్నైకు చెందిన ఒక యువతితో పరిచయం పెంచుకున్నాడు. కళాశాలకు వెళ్లడం మానుకున్న తర్వాత తాను చెన్నై వెళ్లి ఉపాధి అవకాశాలను పొందుతానంటే ఆయన తల్లిదండ్రులు ఇందుకు అంగీకరించారు. అయితే అక్కడకు వెళ్లిన తర్వాత ముఖపుస్తక పరిచయస్తురాలితో నేరుగా ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. వీరు వివాహం చేసుకోవాలని సంగానికి చేరుకున్నారు. అక్కడ యువతి అదృశ్యం కావడంతో వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి కోసం అక్కడ వారు గాలింపు మొదలు పెట్టారు. సంగానికి ఈ యువతితో వచ్చిన విద్యార్థినిని చూసిన వీరి తల్లితండ్రులు నివ్వెరపోయారు. ఇలా చేయడం తగదని తమ కుమారుడికి తల్లిదండ్రులు నచ్చజెప్పారు. కుమారుడి వెంట వచ్చిన యువతితోనూ మాట్లాడారు. వీరిద్దరు సంగంలో ఉన్న సంగతి యువతి కుటుంబసభ్యులకు తెలిపారు. దాంతో వారు ఇక్కడకు చేరుకొని సంగం పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎస్సై వేణు ప్రేమికులిద్దరికి కౌన్సిలింగు నిర్వహించారు. తమిళనాడు పోలీసులకు ఈ సమాచారాన్ని తెలిపారు. సోమవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత గ్రామపెద్దల సమక్షంలో ప్రేమికులిద్దరినీ వారి వారి పెద్దలకు అప్పగించి ఎవరి ఇంటికి వారిని పంపించారు.

'చుక్క'ల్లో చిక్కులు

(మొదటిపేజీ తరువాయి) వంటి మండలాల్లో ప్రత్యేక ఆర్థిక మండళ్లు, పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసేకరణ సమయంలో చుక్కల భూములు కలిగిన రైతులకు పరిహారం అందకుండా పోయింది. మరికొందరు రైతులు నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటివి కొనుగోలు చేసి పంటలు సాగుచేస్తున్నప్పటికీ చట్టపరంగా యాజమాన్య హక్కులు పొందలేదు. ఇటీవల కమిషన్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ జిల్లాలో భూముల వివరాలను సర్వే నెంబర్ల వారీగా స్థితిగతులను సేకరించడం తెలిసిందే. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల ఎకరాల చుక్కల భూములు రికార్డుల్లో ఉన్నట్లుగా గుర్తించారు. జిల్లాలో సుమారు 58 వేల మంది రైతులు చుక్కల బూములు కలిగి ఉన్నారు. సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కరించే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం జీవో నెంబరు 298 జారీ చేసింది. దీని ప్రకారం 2017 మే 1వ తేదీ ముందు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో 12 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం ఉన్న భూముల రికార్డుల సమస్యల్ని పరిష్కరిస్తూ మాజమాన్యపు హక్కులు కల్పించనున్నారు.

జిల్లా స్థాయి అధికారుల అధీనంలో ప్రత్యేక కమిటీ

అపరిష్కృతంగా ఉన్న రెండు లక్షల ఎకరాల చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్, జడ్జి, స్థానికంగా ఉన్న ఆర్డీవోను ఒక కమిటీగా ఏర్పాటు చేశారు. ఆయా రైతుల భూముల వివరాలను మీ-సేవ ద్వారా ఫారం-3లో కమిటీకి అప్పీలు చేసుకోవాల్సి ఉంటుంది. ముగ్గురు అధికారులతో కూడిన కమిటీ ఈ భూములకు అభ్యంతరాలు తెలిపే వారు ఉంటే నోటీసులు జారీ చేసి సమగ్రంగా విచారించి అనుభవిస్తున్న వ్యక్తి వద్ద ఉన్న ఆధారాలు, పూర్వపు రెవిన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. క్రమబద్ధీకరణపై స్థానిక తహశీల్దారు ఆదేశాలు జారీ చేసిన తరువాత చుక్కల గుర్తులు ఉన్న భూములను క్రమబద్ధీకరణ చేస్తారు.

ఇలాంటి రైతులకు అరుదైన అవకాశం

ముత్తుకూరు మండలం ఈపూరుకు చెందిన రామచంద్రయ్యకు రాజుగుంట సమీపాన 569/1సర్వే నెంబరులో నాలుగెకరాల పొలం ఉంది. ఈ భూమికి మంచి ధర రావడంతో అమ్మాలనుకున్నారు. అయితే అతని పేరుపై ఉన్న పొలం డైక్లాడ్‌లో చుక్క ఉంది. దీంతో కొనుగోలుదారులు వెనకడుగు వేశారు.

నేలటూరుకు చెందిన చేవూరు మస్తానయ్యకు సర్వే నంబరు 29లో 2.10ఎకరాలు ఉంది. జెన్‌కో ప్రాజెక్టు ప్రభావంతో పంట సక్రమంగా చేతికి రాలేదు. అయితే భూమిని ప్రాజెక్టు కింద సేకరించి తగిన పరిహారం ఇవ్వాలని కోరారు. అధికారులు పరిశీలించగా పొలం డైక్లాడ్‌లో చుక్కలతో ఉంది. రెవిన్యూ పరంగా అనుమతి తెచ్చుకుని చుక్క లేకుండా చూడాలని సూచించారు.



చుక్కల భూముల రికార్డుల్ని పరిశీలిస్తున్న అధికారులు

ముతూకూరు మండలం నేలటూరుకు చెందిన ఉడతా సుబ్బారావు కుటుంబ అవసరాల కోసం తన పొలాన్ని అమ్మకం చేయాలని నిర్ణయించారు. సర్వే నెంబరు 30లో ఉన్న 2 ఎకరాలను బేరం పెట్టారు. పొలానికి సంబంధించిన కాగితాలు తీసుకున్న మధ్యవర్తులు భూమికి చుక్క ఉందని చెప్పారు.

ముత్తుకూరు మండలంలో ఇలా చాలా మంది రైతులు తమ భూములకు మంచి ధర వచ్చిందని ఆశపడ్డా చివరికి చుక్క ఉందని నిరాశ చెందారు. ఇటువంటి భూములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం ఇటీవల అనుమతిచ్చింది. గతంలో తెలిసీ తెలియక రైతులు కొనుగోలు చేయడంతో రెవిన్యూ చట్టం ప్రకారం సరైన హక్కు కల్పించుకోలేకపోయారు. మండలంలో అత్యధికంగా ఒక్క పొట్టెంపాడులోనే వెయ్యి ఎకరాలు ఉండగా పలు పంచాయతీల్లో మరో వెయ్యి ఎకరాలు చుక్కలుగా ఉంది. ఇలాంటి భూములకు దరఖాస్తు చేసుకుంటే ఇప్పుడు విచారణ చేసి క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఉంది.

సూళ్లూరుపేట మండలంలో అత్యధికంగా 5,360 ఎకరాలు చుక్కల భూమి కింద రెవెన్యూ రికార్డుల్లో నమోదయ్యింది. మతకాముడి గ్రామంలో వెయ్యి ఎకరాల వరకు ఇలా ఉంది. ఇక్కడ రైతులు రెవెన్యూ అధికారులను సంప్రదించి కొత్త జీవో ద్వారా సమస్యను పరిష్కరించుకొనే అవకాశం ఉంది.

సంగం మండలం జంగాలదొరువు, పెరమన రెవెన్యూ గ్రామాల్లో 30 మంది రైతులు రికార్డుల్లో సాగుచేసుకొనే భూములకు చుక్కలు ఉండటంతో కొన్నేళ్లుగా ఏలాంటి ప్రయోజనం పొందలేక పోతున్నారు. ఇలాంటి సమస్యను పరిష్కరించుకొనే వెసులుబాటు కలిగింది.

నాయుడుపేట మండలం ఏల్. సాగరం, పండ్లూరు, ఓజిలి మండలం బట్లకనుపూరు గ్రామాల్లో 560 ఎకరాల వరకు చుక్కల భూములు ఉన్నాయి. మేనకూరు, అత్తివరం గ్రామాల్లో సెజ్‌ల ఏర్పాటు సందర్భంగా ఇలాంటి గుర్తులు ఉన్న రైతులు పరిహారం పొందలేక పోయారు.

చిట్టమూరు మండలం ఆరవపాళెం, యల్లసిరి గ్రామాల్లో 600 ఎకరాల వరకు చుక్కల భూములు ఉన్నాయి. వీటిని క్రమబద్ధీకరించాలని అనేక సార్లు తహశీల్దారు కార్యాలయం చుట్టూ రైతులు తిరిగారు. ప్రస్తుతం కొత్త జీవో ద్వారా సులభంగా క్రమ బద్ధీకరణ చేసుకొనే అవకాశం కలిగింది.

అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి

– చెంగయ్య, నేలటూరు



ప్రభుత్వ జీవోను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే రికార్డులు సరిచేసుకొనే అవకాశం ఉంటుంది. కొన్నేళ్ల తరువాత ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం మంచిదే. అమలు చేయడంలో కింది స్థాయి రెవెన్యూ అధికారులు సక్రమంగా వ్యవహరిస్తేనే రైతులకు మేలు కలుగుతుంది. భూములకు మంచి ధరలు వచ్చిప్పటికీ అమ్ముకోలేక పోవడం బాధాకరం.

సరిచేసుకొనేందుకు మంచి అవకాశం

– శీననాయక్ ,ఆర్డీవో నాయుడుపేట

ప్రభుత్వం జారీచేసిన జీవో ప్రకారం చుక్కల భూముల సమస్య ఉన్న రైతులు దరఖాస్తు చేసుకొన్న వెంటనే పరిశీలించి క్రమబద్ధీకణ చేస్తాం. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. పూర్తి వివరాల కోసం స్థానిక తహశీల్దారును సంప్రదించి మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

బూదూరు వినాయక నగర్‌లో చోరీ



బీరువాను పరిశీలిస్తున్న ఏఎస్సై శ్రీనివాసులురెడ్డి

బూదూరు(దొరవారి సత్రం), న్యూస్‌టుడే: మండలంలోని బూదూరు వినయాకనగర్‌లో స్థానికుడు దీనదయాళ్ ఇంట్లో సోమవారం దొంగతనం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆరోజు సాయంత్రం దీనదయాళ్ భార్య పొలంలో గేదెలను మేపేందుకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గుర్తించిన దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగులగొట్టి 36 గ్రాముల బంగారాన్ని, రూ.60 వేల నగదును అపహరించుకుని వెళ్లారు. దొంగలు హడావుడిలో ఆరు గ్రాముల బరువున్న ఓ బంగారు ఆభరణాన్ని దారిలో పడేశారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్సై శ్రీనివాసులురెడ్డి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కోటిరెడ్డి తెలిపారు. ఇదే కాలనీలో సుమారు రెండు వారాల క్రితం మరో ఇంట్లో రూ.2 లక్షల నగదు చోరీకి గురైంది.

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని పాలెంపాడు సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు నియంత్రిక నుంచి వెళ్లే పలు విద్యుత్తు తీగలు చేతికందేలా ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. రైతులు పొలాల్లో పనులు చేసుకోవడానికి భయపడుతున్నారు. ట్రాక్టర్లు వెళ్లలేకపోతున్నాయంటున్నారు. వీటి వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికార్లు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



వేలాడుతున్న తీగలు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ.	2778
సవర ధర	రూ.	22,224
వెండి కిలో	రూ.	42,000
వెండి గ్రాము	రూ.	42.00

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు		
సన్నవి	రూ॥	1,500
పెద్దవి	రూ॥	3,000
పొదలకూరు		
సన్నవి	రూ॥	1,000
పెద్దవి	రూ॥	2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	82
రిటైల్	97
లేయర్	82
బ్రాయిలర్స్	136
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	160
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	90
లేయర్	82
బ్రాయిలర్స్	148
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	174
లేయర్ మాంసం	140

మూడు సిలికా లారీల పట్టివేత

భీములవారిపాళెం(తడ), న్యూస్‌టుడే: చింతవరం నుంచి చెన్నైకు తరలుతున్న మూడు సిలికా లారీలను మంగళవారం తెల్లవారుజామున ఇసుక అక్రమరవాణా నిరోధక తనిఖీ కేంద్రం వద్ద తడ ఎస్సై వెంకటేశ్వరరావు అదుపులోకి తీసుకున్నారు. అధిక బరువును పరిశీలించాల్సిందిగా రవాణాశాఖ తనిఖీ కేంద్రం అధికారులకు అప్పగించారు. వాహనంలో ఏం తరలిస్తున్నారో పరిశీలించాల్సిందిగా గనులు, భూగర్భశాఖ అసిస్టెంటు డైరెక్టర్‌కు సూచించారు.

మద్యం సీసాల స్వాధీనం

మనుబోలు : స్థానిక కోదండరామాపురంలోని ఓ క్షౌరశాలలో 8మద్యం సీసాలను మంగళవారం సాయంత్రం ఎక్సైజ్‌శాఖ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. మనుబోలుకు చెందిన భాస్కర్ అనే వ్యక్తి స్థానిక వైఎస్ఆర్ కూడలి వద్ద నిర్వహిస్తున్న హేర్ కటింగ్ దుకాణంలో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ సీఐ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీస్ కవాతు మైదానంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టరు ముత్యాలరాజు, ఎస్పీ రామకృష్ణ పురస్కారాలు అందజేశారు. ప్రశంసా పత్రం అందుకుంటున్న ఐటీడీఏ పీవో కమలకుమారికి.. మిగిలిన వారు (ఎడమ నుంచి కుడికి)

ఉత్తమ సేవలకు పురస్కారాలు

నెల్లూరు(కలెక్టరేట్) : జిల్లాలోని ప్రభుత్వ శాఖలతో పాటు సేవా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, కళా సంఘాలు, ఇతర ప్రజా సేవలు అందించిన వారికి ప్రతి ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన ఉత్తమ సేవా పతకాలు (అవార్డులు) అందజేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేసే వివిధ హోదాల్లోని అధికార, సిబ్బంది దాదాపు 450 మందికి ఉత్తమ సేవా పతకాలు, నగదు రివార్డులు, ఇతర సేవా పథకాలను అందజేశారు. వీరందరికీ ఇన్‌ఛార్జి మంత్రి ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, చేతులమీదుగా పురస్కారాలను అందించారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. మెప్మా ద్వారా 47 కుట్టుమిషన్లు, రూ.45 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలోని లబ్ధిదారులకు రూ.100 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశారు. ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, జిల్లా కలెక్టరు ఆర్.ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య, నెల్లూరు ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బాలసుందర్ డీఎస్పీ, సి.సి.యస్, ఎన్.వెంకటరావు, సీఐ, సి.సి.యస్, నెల్లూరు, టి.వి.సుబ్బారావు- సీఐ, గూడూరుజి.సంగమేశ్వరరావు-సీఐ, బాలాజీనగర్



వి.సుధాకర్‌రెడ్డి, సీఐ, సి.మాణిక్యరావు- సీఐ, డి.ఎస్.బి., డి.లక్ష్మన్‌కుమార్- రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, డి.టి.సి, కె.శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, డి.ఎ.ఆర్, నెల్లూరు



ఎన్.రామచంద్రారెడ్డి, మధుసూదనరావు, కె.జ్యోత్స్న, డా.సి.సుబ్రహ్మణ్యం, డా.ఎమ్.మంజులమ్మ, ఎస్.సబీహా పర్వీన్, పి.బి.కె.మూర్తి, కె.వి.ఎన్.ఉపేంద్రకుమార్, ఎమ్.పుల్లయ్య, జి.వెంకటేశ్వర్లు, సి.హెచ్.విజయలక్ష్మి, వి.రాగిణి దేవి, యం.సురేష్‌బాబు, వై.నాగరాజు, ఎస్.ఎ.హమీద్



బి.ప్రమీల, ఎ.మల్లికార్జునరావు, వై.వెంకటేశ్వరరావు, సి.రాజగోపాల్, జె.నిర్మల, యస్.రామ్మోహన్, బి.రామమ్మ, కె.కృష్ణప్రసాద్, డా.వి.సురేఖాదేవి, ఎస్.రవీంద్రుడు, ఎ.రవిప్రసాద్, కె.నాగేశ్వరరావు, యం.కృష్ణప్రసాద్, కె.లక్ష్మీప్రసాద్, పి.వి.యస్.శైలజ కుమారి



వి.దొడ్డప్ప, టి.ప్రశాంత్‌కుమార్, పి.సుబ్బరాయులు, పి.వి.కిరణ్‌కుమార్, జి. విద్యాసాగర్, ఎమ్. మల్లీశ్వరి, ఐ.కృష్ణయ్య, ఎస్.ఎ.గోవిందరాజులు, ఎస్.కె.రియాజ్, టి.సుబ్రమణ్యం, టి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, ఎస్.రమాకాంత్, ఎ.మురళి మనోహర్,కె.వరలక్ష్మి



ఎస్.కె.షరీనా, వి.యజ్ఞ నారాయణ, ఎస్.ప్రభాకర్ రావు, మల్లికార్జున, యస్.కె.జానీ బాషా, వై.దయాకర్, రవిశంకర్, బి.ఉమాదేవి, జి.నాగేశ్వరరావు, ఎస్.కె.యస్ దాని అహ్మద్, ఎస్.కె. అల్లాభక్షు, వై.మోహన్‌రావు, డా.ఎస్.కె.ఇస్మాయిల్,ఎ.ఎల్.ముఖర్జీ,వి.కళారాణి,



డా.జి.నవీన్ చౌదరి, బి.సురేష్‌బాబు, ఎమ్.మురళి, జి.శ్రీనివాసులు, ఇ.ఆనంద్, ఎస్.వెంకట సురేష్, కె.యస్.నారాయణ, సి.జగత్ కుమార్, కె.మహేశ్వరయ్య, బి.పాల్ జాన్సన్, జెట్టి రమేష్, ఎం. పెంచలయ్య, వి.బాల నాగేశ్వరరావు, ఎమ్. శ్రీనివాస రాజు, కె.నాగాంజనేయ శర్మ



ఎస్.ప్రభాకర్ రావు, ఎస్. వెంకటేశ్వరరాజు, ఐ.శరత్ బాబు, ఎ.నవకుమార్, డి.మస్తానయ్య, జి.లక్ష్మీరాణి, సి.హెచ్.నాగరాజు, పి.వెంకటస్వామి, వీరనారాయణ, ఎం.శ్రీనివాసులు, వై.జోష్ణవి, సి.హెచ్.భువి, సి.హెచ్. తేజస్వి, ఎస్.కె.బాబు, బి.వెంకటరావు,



ఎ.నాగేశ్వరరావు, శివనందం, సుధాకర్, సి.హెచ్.సుబ్బారావు, వి.ప్రవీణ్‌కుమార్, కె.సుబ్బరామయ్య, పి.మల్లికార్జున రావు, సి.శ్రీనివాసులు రెడ్డి, ప్రతాప్ కుమార్, వి.గోపాలకృష్ణ య్య, కె.రంజిత్ కుమార్, ఎం.కృష్ణన్, నాగూర్ చంద్రశేఖర్, షేక్ అబ్దుల్ అలీం, పి.సుబ్బయ్య



టి.ఆనంద్ బాబు, పి.నరసింహం, సి.హెచ్.శ్రీనివాసులు, ఎమ్.శిరీషా, బి.జ్ఞాన ప్రకాశ్‌రావు, గిరిబాబు, ఎస్.పద్మజ, బి.వి.రాఘురామ్, కె.డానియల్ పీటర్ రావు, షేక్ గుల్జార్, పి.శాంతకుమారి, ఎ.సందీప్, శరత్‌బాబు, ఎస్.వీరభద్రుడు, టి.పి.విఠలేశ్వర్,

కావలి



కావలి : మాట్లాడుతున్నఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వేదికపై భరత్, ఆర్డీవో



అల్లూరు : వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు

వేడుకగా జెండా పండుగ



కావలి గ్రామీణం : ఎంపీడీవో కార్యాలయంలో..



కావలి గ్రామీణం : జెండాకు వందనం చేస్తున్న ఎస్సై సుబ్బారావు, సిబ్బంది



కావలి గ్రామీణం : తహసీల్దారు కార్యాలయంలో..



కావలి (న్యాయవిభాగం) : జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్జి షేక్ జానీబాషా

కావలి, న్యూస్‌టుడే : కావలి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పుర కార్యాలయంలో పుర అధ్యక్షురాలు అలేఖ్య జెండాను ఆవిష్కరించారు. కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ రాఘవరావు, ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ రోశయ్య, మండల తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. వైకాపా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడి జెండాను ఆవిష్కరించగా వైకాపా నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఏఎంసీ కార్యాలయం వద్ద ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేయగా ఉపాధ్యక్షుడు బిజ్జం కృష్ణారెడ్డి, ఏఎంసీ కార్యదర్శి ఝాన్సీరాణి, డైరెక్టర్లు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ కార్యాలయం వద్ద, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో ఐ.భక్తవత్సలరెడ్డి పోలీసు కవాతు మధ్య జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అవినీతి అంతమొందిస్తేనే అన్ని రంగాలు ముందుకు సాగుతాయన్నారు. కావలి పట్టణానికి అమృత్ పథకం మంజూరైందని ఈ నిధులు వృథాకాకుండా కాకుండా అవసరమైన పనులకే వెచ్చించాలన్నారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షులు జి.భరత్‌కుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితమే నేడు మనందరం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశ సంప్రదాయ నృత్యాలు, జాతీయగేయాలాపనలు ఆకట్టుకున్నాయి. గౌరిలిఖిత నాట్యం చూపరులను ఎంతో ముగ్ధులను చేసింది. వేడుకలు అనంతరం నాట్య బోధకులు ఉమామహేశ్వరరావును ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయ పరిపాలనాధికారి జనార్దన్, తహశీల్దారు రామకృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కౌన్సిలర్లు గ్రంధి యానాదిశెట్టి, రామకోటారెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, దామా అంకయ్య, డేగా సత్యం, చేవూరి మాల్యాద్రి, కనమర్లపూడి వెంకట నారాయణ, జంపాని రాఘవులు తదితరులు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ కార్యాలయం వద్ద రవిప్రకాష్, తెదేపా నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, వైద్యులు లక్ష్మీనరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కావలి : కావలి పట్టణంలోని పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని రత్నం పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నలందా పాఠశాలలో ఒకటో పట్టణ సీఐ రోశయ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య దినోత్సవం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. నలందా పాఠశాలల ఛైర్మన్ ఎం.డి.మజహర్, డైరెక్టర్ వసీం పాల్గొన్నారు. ఆర్.ఎస్.ఆర్. ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని చంద్రజ్యోతి జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాగరాజశర్మ, తదితరులు హాజరయ్యారు. నారాయణ పాఠశాలలో జీఎం విజయభాస్కర్‌రెడ్డి, డీన్ బీవీఎస్ ప్రసాద్, విశ్రాంత ఆచార్యులు బి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీకాంత్, ఏవో నరసింహరావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఇక్కడి పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కావలి (న్యాయవిభాగం) : కావలి పట్టణంలోని కోర్టు భవన సముదాయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఎన్.శాంతి జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి షేక్ జానీ బాషా జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు కె.చక్రపాణి, రుషికుమార్ జాతీయజెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ చైతన్య, పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతకాలు

కావలి గ్రామీణం : కావలి మండలంలోని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంపీపీ పర్రి మహేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, మండల విద్యాశాఖధికారి శ్రీధర్, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుబ్బారావు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్‌ను చక్కగా అలంకరించారు. ఎస్సై మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దాసు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కృష్ణారావు జెండా పండుగ నిర్వహించారు. గ్రామీణ ఎస్సై సుబ్బారావు, ఉప తహసీల్దారు రాజ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దగదర్తి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జయప్రకాష్, మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు లలితమ్మ, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో భాస్కర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తురిమెర్లలో సర్పంచి వెంకమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఈఈ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

అల్లూరు : అల్లూరు మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అల్లూరు తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు హమీద్ జండా ఎగురవేశారు. అల్లూరు మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో మండల అధ్యక్షురాలు గంగపట్నం మంజుల జెండా ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. అల్లూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను నూకలపాటి రమావతమ్మ సౌజన్యంతో అందించారు. మొదటి బహుమతి అమూల్యకు రూ.10 వేలు నగదు, రెండో బహుమతి హస్వంత్‌కు రూ.5 వేలు నగదు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సోఫియా సౌజన్య, పదవీ విరమణ పొందిన ఉద్యోగి భాస్కర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంటు హనుమాచార్యులు పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు.

బిట్రగుంట : బోగోలు మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్ని దాటాయి. మంగళవారం కేంద్ర (రైల్వే), రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఇన్‌ఛార్జి తహశీల్దార్ జూలియాబాయి. బోగోలు ఎంపీపీ సులోచనమ్మ, ఎంపీడీవో వీవీ.శేషయ్య, బిట్రగుంట ఎస్ఐ నాగభూషణం వారివారి కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేసి దేశభక్తిని చాటారు. బోగోలులో వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రఘు ఏర్పాటు చేసిన జెండాను సీనియర్ నాయకులు టి.పెంచలయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షురాలు ఎం.రాజేశ్వరి ఏర్పాటు చేసిన జెండాను సీనియర్ నాయకులు ఎల్.సురేష్‌బాబు ఎగురవేసి మిఠాయిలు పంచారు. కప్పరాళ్లతిప్ప చర్చి వద్ద పాస్టర్ కె.పౌలయ్య జెండా ఆవిష్కరించారు. శాంతి కపోతాన్ని ఎగురవేశారు. గ్రామపెద్దలు డేవిడ్‌పాల్, సాల్మాన్‌రాజు, విజయ్‌చంద్ర మాట్లాడారు.



బిట్రగుంట : తహశీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తహశీల్దార్ జూలియాబాయి

విద్యా ఉపకరణాల వితరణ

కావలి, న్యూస్‌టుడే : కావలి మండలం మామిళ్లదరువు, నడింపల్లిలో మిత్రమండలి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని విద్యా ఉపకరణాలు పంపిణీ చేశారు. మిత్రమండలి నాయకులు గాదంశెట్టి చినసుబ్బయ్య, కె.సత్యనారాయణ, బి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. తుమ్మలపెంటరోడ్డులోని పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాలలో పాతవూరు పుర ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు పద్మతులసి, శాంతకుమారి, ఎన్‌సీసీ అధికారి మస్తాన్‌వలి, విద్యార్థులు పాల్గొన్నారు. పాతవూరు పుర ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు పద్మతులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రాంతీయ వైద్యశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే ఉద్యోగి సి.హెచ్. తిరుపాలు రోగులకు పాలు, గుడ్డు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాసులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ద్రోణాదుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. భాజపా కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా కావలి పట్టణ నాయకులు చలువాది సత్యనారాయణ, భరత్‌కుమార్, రంగారెడ్డి, శీనయ్య, పూనూరు మాధవి తదితరులు పాల్గొన్నారు.



పాతవూరు : నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

తెరపై ఈనాడు

కావలి

మానస : ఫిదా

లత : లై

స్రవంతి : జయ జానకి నాయక

వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

కావలి

యువత ఆదర్శంగా నడవాలి

కడనూతల(బిట్రగుంట), న్యూస్‌టుడే : మంచి సమాజాన్ని చూడాలంటే యువతతోనే సాధ్యమని బోగోలు మండలం కడనూతలలోని ఆర్‌ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఏఎస్ రావు పేర్కొన్నారు. మంగళవారం బోగోలు మండలం కడనూతల ఆర్‌ఎస్సార్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువత-మాదకద్రవ్యాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మేటిగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పాతవూరు కృష్ణమందిరంలో దైవదర్శనం చేసుకుంటున్న భక్తులు

పాతవూరు, రైల్వేరోడ్డు(కావలి పట్టణం), న్యూస్‌టుడే: కావలి పట్టణంలో కృష్ణాష్టమి పండుగను పట్టణ వాసులు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. శ్రీకృష్ణున్ని దర్శించుకునేందుకు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. దైవదర్శనం చేసుకున్నారు. పాతవూరు కృష్ణమందిరంలో



గీతామందిరంలో శ్రీకృష్ణుడికి పుష్పాలంకరణ

ఆలయ నిర్వాహకుడు బొంతా శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద గోపూజ కార్యక్రమానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోవుకు పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం ఉట్టి, రాత్రికి పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. రైల్వేరోడ్డులోని గీతామందిరంలో ఉదయం భగవత్ గీతాపఠనం, భక్తిగీతాల పాటకచేరి, సాయంత్రం కోలాటాలు, గోపూజ, ఉట్టికొట్టే కార్యక్రమాలు జరగగా రాత్రికి కృష్ణ పరమాత్మకు పవళింపుసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు రవికృష్ణవల్లభా చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

విశ్వహిందూ పరిషత్ గోపూజలు

కావలి : కావలి పట్టణంలో కృష్ణాష్టమి పండుగ సందర్భంగా కావలి విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో ఆలయాల్లో గోపూజలు జరిగాయి. అన్నీ ఆలయాల్లో గోవులను తీసుకొచ్చి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాల్లో గోపూజ విశిష్టతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు పి.సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు నందనవనం శ్రీహరిరావు, కావలి ప్రఖండ కార్యదర్శులు మారుతీరామారావు, నల్లూరి రామకృష్ణ, నారా మాలకొండయ్యనాయుడు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి

అల్లూరు : అల్లూరులోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం, ఏకాంత తిరుమంజనం, ఉట్టి మహోత్సవం నిర్వహించారు. భక్తులు కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆలయాల్లో విశేష పూజలు

దగదర్తి : మండలంలో శ్రావణ మంగళవారం సందర్భంగా మహిళలు పూజలు విశేషంగా నిర్వహించారు. మండల కేంద్రమయిన దగదర్తిలోని దుర్గాభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా మహిళలు మంగళగౌరీ వ్రతం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. మహాలక్ష్మమ్మ, పోలేరమ్మ ఆలయాలలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. మండలంలోని పెదపుత్తేడు, చెన్నూరు, ఊచగుంటపాళెం, వెలుపోడులలోని శివాలయాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వ్రతాలు నిర్వహించారు.

దాతకు ప్రశంసలు

బోగోలు(బిట్రగుంట), న్యూస్‌టుడే: మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో లక్ష రూపాయల వ్యయంతో గదిని బాగుచేయించిన దాతలు పరిమి సీతారామయ్య, బెల్లంకొండ అనిల్‌కుమార్ మిత్రబృందాన్ని ఎంఈవో జయంత్‌బాబు ప్రశంసించారు. మంగళవారం దాతలు మరమ్మతు చేయించిన గదిని, మంచినీటి సౌకర్యాన్ని ఎంఈవో ప్రారంభించారు. ఎంపీపీ సులోచనమ్మ, సర్పంచి రమణమ్మలు మాట్లాడారు.

పక్కాగృహాల నిర్మాణానికి డిపాజిట్ల చెల్లింపుపై అవగాహన

మద్దూరుపాడు(కావలి), న్యూస్‌టుడే : కావలి పట్టణం మద్దూరుపాడులోని ఒకటో వార్డులో మంజూరైన పక్కాగృహాల నిర్మాణానికి డిపాజిట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడంపై వార్డు కౌన్సిలర్ పులి రజని అవగాహన కల్పించారు. పక్కా గృహాలు నిర్మించే స్థల సమస్య పరిష్కారం అయిందన్నారు. డిపాజిట్లు చెల్లించకపోతే మంజూరు గృహాలు రద్దయ్యే పరిస్థితి ఉందని వారికి తెలిపారు. వార్డుకు 133



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ రజని, నాయకులు

పక్కా గృహాలు మంజూరుకాగా వీటిల్లో రూ.500 డిపాజిట్లు చెల్లించేవి 52, రూ.50 వేలు చెల్లించేవి 65, రూ. లక్ష చెల్లించేవి 16 గృహాలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 43 గృహాలకే డిపాజిట్లు చెల్లించి వారిపేరున రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన వారు ఈనెల 18వ తేదీలోపు చెల్లించకపోతే మంజూరైన వారికి ఇళ్లు అవసరంలేదని అధికారులు రద్దు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ చక్రపాణి, వార్డు తెదేపా నాయకులు ఉన్నారు.

750 మొక్కల నాటింపు

కావలి, న్యూస్‌టుడే : కావలి మండలం మొల్లవారిపాలెంలోని పురపాలక సంఘం డంపింగ్‌యార్డులో మంగళవారం 750 మొక్కలను నాటారు. పుర అధ్యక్షురాలు అలేఖ్య మొక్కలు నాటి ప్రారంభించారు. కడియం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఈ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల డంపింగ్ యార్డు నూతనంగా ప్రారంభించామన్నారు. ఇక్కడ కాలుష్యంలేకుండా మొక్కలను పెంపుతున్నట్లు చెప్పారు. చిన్న మొక్కలు బతకవని పెద్ద మొక్కలు తెచ్చినాటినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పుర సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రతిభకు పురస్కారం

స్వాతంత్ర్య దినోత్సవ సాంస్కృతిక ప్రదర్శనలు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దిన సాంస్కృతిక సంబరాల్లో నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ ముత్యాలరాజు, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, మంత్రి ఓఎస్డీ పెంచలరెడ్డి, డీఈవో మువ్వా రామలింగం ముఖ్య అతిథులుగా హాజరై తిలకించారు. గురుకృప కళాక్షేత్రం చిన్నారుల శాస్త్రీయ జానపద నృత్యం, భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమం విద్యార్థుల బృందం రక్తదానం నృత్య రూపకం, కళాదీప్తి డాన్సు స్కూల్ బృందం జానపద నృత్యం, శిష్య ఇంగ్లిషు మీడియం స్కూల్ బృందం స్వచ్ఛభారత్ నృత్యరూపకాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వీరిని ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం సాంస్కృతిక విభాగంలో విశిష్ట ప్రతిభావంతులకు కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాలను చలంచర్ల భాస్కరరెడ్డి(రచన), కృష్ణదాస్(జానపదం), సురభి వనారస లక్ష్మి(పౌరాణికం), నెల్లూరు అన్నపూర్ణ(చిత్రలేఖనం), పాటూరు శ్రీనివాసులు (సంగీతం), బండి చిట్టిబాబు(నృత్యం), చిల్లర సుబ్బారావు(సాంఘికనాటకం), పురాణం కల్పన(శాస్త్రీయ నృత్యం), వినుకొండ సుబ్రహ్మణ్యం(డోలు), వెల్లపాళెం మాధురి (సాంస్కృతిక రంగం) అందించారు. సమాచార పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ లాల్‌జాన్, ఏపీఆర్వో రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం వ్యాఖ్యాతగా టీవీ నటుడు దోర్నాల హరిబాబు వ్యవహరించారు. వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి పురస్కారాలందుకొంటున్న చలంచర్ల భాస్కర్‌రెడ్డి.. కృష్ణదాస్.. సురభి వనారసలక్ష్మి.. నెల్లూరు అన్నపూర్ణ.. పాటూరు శ్రీనివాసులు.. బండి చిట్టిబాబు.. చిల్లర సుబ్బారావు.. పురాణం కల్పన.. వినుకొండ సుబ్రహ్మణ్యం.. వెల్లపాళెం మాధురి

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వేడుకగా శ్రీకృష్ణజన్మాష్టమి వైభోగం

ఉట్టికార్యక్రమాల్లో యువత సందడి

వ్యవసాయం, న్యూస్‌టుడే



నెల్లూరులో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణమందిరాల్లో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఆమని గార్డెన్స్ వద్ద అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తెదేపా జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, కార్పొరేటర్ నూనె మల్లికార్జునయాదవ్, ఆసంఘం అధ్యక్షులు నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు. మూలాపేటలోని శ్రీరుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో దేవేరుల సమేతుడైన శ్రీకృష్ణుని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ సిటీలోని ఇస్కాన్ మందిరంలో మందిరం అధ్యక్షులు సుకదేవస్వామి విచ్చేసిన భక్తులకు శ్రీకృష్ణజన్మాష్టమి విశిష్టతను వివరించారు. ఈ మహోత్సవాల్లో పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు తదితరులు పాల్గొని అభిషేక పూజలు నిర్వహించారు. కామటి వీధిలోని సంతనగోపాలస్వామి మందిరం, రాజేంద్రనగర్‌లోని శ్రీమురళీకృష్ణమందిరం, భక్తవత్సలనగర్‌లోని శ్రీకృష్ణమందిరం, హౌసింగ్‌బోర్డుకాలనీలోని కృష్ణమందిరాల్లో ఇవేడుకలను వైభవంగా నిర్వహించారు. కొండాయపాళెం గేటు కూడలి సమీపంలోని శ్రీకృష్ణయోగ మందిరం, వేదాయపాళెంలోని శ్రీగురువాయిర్ మహావిష్ణువు దేవస్థానం, మహాత్మగాంధీనగర్‌లోని శ్రీకృష్ణమందిరం, స్టోన్‌హౌస్‌పేటలోని భగవద్గీత మందిరం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉట్టికొట్టి సంబరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

సూర్యప్రకాశానంద శ్రీ నవముఖ దుర్గాదేవి యోగీశ్వర శ్రీ సరస్వతి స్వామివారు శోభాయాత్రలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యదర్శి సురేంద్రకుమార్ జైన్ మాట్లాడుతూ ధర్మ సంస్థాపన కోసమే శ్రీకృష్ణుడు జన్మించారన్నారు. శ్రీకృష్ణుని జయంతి రోజునే ఆవిర్భవించిన వీహెచ్‌పీ కృష్ణుని మార్గంలోని పయనిస్తూ సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చేందుకు కృషిచేస్తుందన్నారు. వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి మెంటా రామ్మోహనరావు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి చైతన్యాన్ని, దేశభక్తిని పెంపొందించేందుకు గత ఏడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ తమ దేశభక్తిని చాటుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితా మహేశ్వరి పీఠాధిపతి శ్రీ రామాయణం మహేష్ స్వామి, దత్తాత్రేయ పీఠాధిపతి దయానందస్వామీజీలు పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేకంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తేలపల్లి రాఘవయ్య సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రాంత ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం. విజయలక్ష్మి, బాజపా నాయకులు మిడతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


శోభాయాత్రలో కృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

శ్రీకృష్ణాష్టమి శోభాయాత్ర కోలాహలం

సాంస్కృతికం : గోపికా కృష్ణుల వేషధారణల్లో చిన్నారులు శ్రీకృష్ణాష్టమి శోభాయాత్రలో పాల్గొని సందడి చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గుండా ఆంజనేయులు కల్యాణమండపం నుంచి వీఆర్సీ మైదానం వరకు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం శోభాయాత్ర నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బొగ్గల కొండ పీఠాధిపతి దిగంబరస్వామి వీహెచ్‌పీ నాయకులు పాదర్తి బాలాజీ, డేగమల్లారెడ్డి, ఏవీఆర్ మోహనరావు, మిద్దె శ్రీనివాసులు, విశ్వనాథ్, చీనారామ్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.


వేదికపై దిగంబరస్వామి తదితరులు


వెల్లివిరిసిన జాతీయ భావం..!

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాలు.. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

నెల్లూరు(కలెక్టరేట్-వ్యవసాయం), న్యూస్‌టుడే : 71వ స్వాతంత్య్ర దిన వేడుకలు నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో మంగళవారం ఘనంగా జరిగాయి. పోలీసులు, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. అడుగడుగునా తనిఖీలు నిర్వహించారు. సామాన్యులు, విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యులు, విశిష్ఠ అతిథులు, ప్రజలు ఆశీనులయ్యేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు హాజరయ్యారు. వీటిని తిలకించేందుకు విద్యార్థులకు మైదానంలోని పచ్చికలోనే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి వాటికింద కూర్చోబెట్టారు. ప్రతి ఒక్కరిలో జాతీయభావం కలిగించేలా జాతీయగీతాలతో ఆ ప్రాంగణం మార్మోగింది. ముందుగా రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు, జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణలతో కలసి సాయుధ పోలీసు బలగాలు (ఏఆర్ పోలీసులు) నిర్వహించిన ప్రత్యేక పెరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులతో దేశభక్తిని చాటేలా నృత్యాలు, ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. నెల్లూరు నగరంలోని వాత్సల్య ఆశ్రమానికి చెందిన ప్రత్యేక అవసరాలు (మూగ, చెవిటి, అంధ) విద్యార్థులు ప్రత్యేక సంగీతానికి ప్రదర్శించిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. వీరిని మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టరు, ఎస్పీలు అభినందించారు. ఈ మైదానం ప్రాంగణంలో 12 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, ఐసీడీఎస్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, వయోజనవిద్య, దివ్యాంగులశాఖ, వ్యవసాయం, ఉద్యానశాఖ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్, గిరిజనాభివృద్ధి సంక్షేమ శాఖ, ఐటీడీఏ శాఖలు తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. ఆయా శాఖలు అందజేస్తున్న, నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత ఉద్యోగ, సిబ్బంది అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ స్టాళ్లను మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టరు, ఎస్పీ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఇతర అధికారులు పరిశీలించారు.

శకటాల ప్రదర్శన

పంద్రాగస్టు సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో జరిగిన వేడుకల్లో 16 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన శకటాలను ఏర్పాటు చేశారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చూపిస్తూ ఈ వేడుకల్లో శకటాలను ప్రదర్శించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కళ్లకు కట్టినట్లు వినూత్నంగా రూపొందించి ప్రదర్శించారు. వీటిని మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టరు, ఎస్పీలతో పాటు ప్రజాప్రతినిధులు, విశిష్ఠ అతిథులు తిలకించారు. ఈ శకటాలలో రెవెన్యూశాఖ, డ్వామా, జలవనరులు, వైద్య, ఆరోగ్యశాఖ, చంద్రన్న సంచార చికిత్సా శకటం, 108 వాహనం ఎమర్జెన్సీ, డీఆర్‌డీఏ, అటవీశాఖ, వ్యవసాయశాఖ, సర్వశిక్షాభియాన్, విద్యాశాఖ, ఐసీడీఎస్, గ్రామీణ నీటి పారుదల, నగరపాలకసంస్థ, గృహనిర్మాణం, ఎస్సీ కార్పొరేషన్, గిరిజన వెల్ఫేర్, ఉద్యానశాఖలకు సంబంధించి శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. వీటిల్లో డ్వామా శకటానికి ప్రథమ బహుమతి, రెవెన్యూ శాఖ శకటానికి ద్వితీయం, వ్యవసాయం, నగరపాలక సంస్థ శకటాలు సంయుక్తంగా తృతీయ బహుమతులు పొందాయి.



ప్రథమ బహుమతి అందుకున్న డ్వామా శకటం




ద్వితీయ బహుమతి : రెవెన్యూ శకటం



తృతీయ బహుమతి : వ్యవసాయ శకటం

విద్యార్థుల నృత్యాలు

స్వాతంత్య్ర దిన వేడుకలు సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన ఇచ్చిన పాఠశాలలను అక్కడికక్కడే ఎంపిక చేశారు. ఇందులో ప్రథమ బహుమతిని నెల్లూరు నగరం మూలాపేటలోని లిటిల్ ఏంజల్స్ ఉన్నత పాఠశాల గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని నగరంలోని ప్రగతి ఛారిటీస్ విద్యార్థులు పొందారు. ఇక తృతీయ బహుమతిని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల కోవూరు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల బుచ్చిరెడ్డిపాళెం సంయుక్తంగా గెలుపొందాయి. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్యాన్స్ మాస్టర్లను మంత్రి, కలెక్టరు, ఎస్పీలు అభినందించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, గ్రామీణం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, మాజీ ఎమ్మెల్యే, నగర తెదేపా ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు, తెదేపా నాయకులు దేశాయిశెట్టి హనుమంతరావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఆర్‌ఐవో ఎన్. బాబుజాకబ్, డీవీఈవో బీమా వెంకయ్య, డీఈవో మువ్వా రామలింగం, పోలీసు అధికారులు, వివిధ శాఖాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తిరుపతిలో సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న నెల్లూరు కానిస్టేబుల్ వి. గోపాలయ్య

మహనీయుల త్యాగాలే స్ఫూర్తి

(మొదటిపేజీ తరువాయి) పోలీసులు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే... జిల్లాకు చెందిన ముప్పవరపు వెంకయ్యానాయుడు కేంద్రం మంత్రి హోదాలో వివిధ ప్రాజెక్టులను మంజూరు చేయించారు. ప్రస్తుతం మన దేశ ఉపరాష్ట్రపతి పదవి చేపట్టిన సందర్భంగా జిల్లా ప్రజలందరి తరపున అభినందనలు తెలియచేస్తున్నాం. జిల్లాలో కొడవలూరు మండలంలోని బొడ్డువారిపాలెం దగ్గర మిథానీ పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

రెండు అంకెల వృద్ధి : ముందస్తు అంచనాల ప్రకారం ప్రస్తుత ధరలతో 2016-17 ఆర్థిక సంవత్సరానికి జిల్లా స్థూల ఉత్పత్తి ప్రస్తుత ధరల ప్రకారం రూ.46,310 కోట్లు.. స్థిర ధరల ప్రకారం రూ.36,558 కోట్లుగా అంచనా వేస్తున్నాం. తలసరి ఆదాయం 2015-16లో రూ.1.19 లక్షలుగా ఉంటే.. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 1.37 లక్షలకు పెరిగింది. స్థిర ధరల ప్రకారం 2016-17లో 12.35 శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర వృద్ధి రేటు 11.61 శాతం మాత్రమే.

రైతుకు దన్ను : నైరుతీ రుతుపవనాల వల్ల ఇప్పటి వరకు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైంది. గత ఏడాది 64 శాతం లోటు వర్షం వల్ల ప్రాజెక్టుల్లో నీరు లేదు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 81 వేల సాధారణ సాగు విస్తీర్ణం నమోదు కావాల్సి ఉంటే.. కేవలం 33 వేల హెక్టార్లలో మాత్రమే సాగు జరిగింది. రైతు రథం పథకం ద్వారా రూ.2 లక్షల రాయితీతో 360 ట్రాక్టర్లను రైతులకు సరఫరా చేయటానికి చర్యలు చేపట్టాం.

దేశవాళి పశుసంతతిని వృద్ధి చేయటం కోసం కొండాపురం మండలం చింతలదేవిలో రూ.25 కోట్ల కేంద్ర నిధులతో కామధేను బ్రీడింగ్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఇప్పటి వరకు 17 పశు జాతులకు సంబంధించిన 190 పశువులను సేకరించాం. గత ఏడాది 1,720 మంది ఎస్సీ, ఎస్టీలకు రూ.6 కోట్ల విలువైన ఐస్ బాక్సులు, సైకిళ్లు, వలలు, ద్విచక్ర వాహనాలను అందించాం. ఈ ఏడాది రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలను మత్స్యకారులు, అక్వా రైతులకు అందించనున్నాం. సంక్షేమానికి పెద్ద పీట: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 4.77 లక్షల మంది మహిళలు.. 48 వేల స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడ్డారు. రూ.7 వందల కోట్ల మొత్తాన్ని కార్పస్ ఫండ్ సమకూర్చుకున్నారు. చంద్రన్న బీమా పథకం కింద 13 లక్షల మంది అసంఘటిత కార్మికులకు ప్రయోజనం కలిగిస్తున్నాం. ఇప్పటి వరకు పథకం కింద చనిపోయిన 3,930 మంది కుటుంబాలకు రూ.24 కోట్ల మొత్తాన్ని చెల్లించి ఆదుకున్నాం. ఉపాధితో భరోసా: ఉపాధి హామీ పథకం కింద 5.80 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులను అందించాం. గత ఏడాది 1.28 కోట్ల పనిదినాలు కల్పించి రూ.345 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేశాం.

సొంత ఇంటి కల తీరుస్తాం: గత ఏడాది ఎన్టీఆర్ గ్రామీణ, పట్టణ గృహనిర్మాణ పథకాల కింద రూ.1,255 కోట్ల వ్యయంతో 59 వేల ఇళ్లను మంజూరుచేశాం. ఇందులో 6 వేల ఇళ్లను ఇప్పటికే పూర్తి చేశాం.

ఈ ఏడాది ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద 22,500 గృహాలను మంజూరు చేశాం. దీనికి రూ.342 కోట్లను ఖర్చు చేయనున్నాం. రహదారులకు మహర్దశ: జిల్లాలో రహదారుల అభివృద్ధి కోసం ఈ ఏడాది రూ.368 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాం. గూడూరు-దుగరాజపట్నం రహదారిని రూ.38 కోట్లు, నాయుడుపేట-దుగరాజపట్నం రోడ్డు విస్తరణ పనులకు రూ.16 కోట్లు, బోగోలు మండలంలోని చిప్పలేరు వాగుపై రూ.18 కోట్లు, విడవలూరు మండలంలో పైడేరు వంకపై రూ.24 కోట్లతో వంతెనలను నిర్మించనున్నాం. శుద్ధ జలం అందిస్తున్నాం: గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లోరైడ్ ప్రభావం ఉన్న 71 ఆవాసాల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయటానికి రూ.6 కోట్ల వ్యయంతో చేపట్టాం. ఇందులో 69 ప్లాంట్లను పూర్తి చేసి రక్షిత నీటిని అందిస్తున్నాం. చిన్న ఆవాసాల్లో రూ.6 కోట్లతో 117 సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేశాం.

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత: జిల్లాలో నీరు-చెట్టు పథకం కింద గత ఏడాది 3 వేల పనులను రూ.250 కోట్లతో పూర్తి చేశాం. ఈ ఏడాది 3,300 పనులను రూ.373 కోట్లతో చేపట్టాం. కండలేరు ఎడమకాలువపై ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశాం. దీనివల్ల 21 వేల ఎకరాలకు సాగునీటి వసతి కల్పిస్తాం.

విద్యుత్తు వెలుగులు: జిల్లాలో 5,600 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను రూ.28 కోట్ల సబ్సిడీతో అందించాం. ఈ ఏడాది 2,876 కనెక్షన్ల కోసం రూ.17 కోట్ల సబ్సిడీ మొత్తాన్ని వెచ్చించనున్నాం. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం కింద రూ.11 కోట్లతో ఎనిమిది విద్యుత్ ఉపకేంద్రాలను నిర్మించాం.

పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత: సంగం ఆనకట్ట నుంచి రూ.513 కోట్ల వ్యయంతో సమగ్ర తాగునీటి పథకాన్ని చేపట్టాం. ఇప్పటి వరకు 48 శాతం పనులను పూర్తి చేశాం. నెల్లూరు పట్టణంలో భూగర్భ మురుగునీటి పారుదల పథకాన్ని రూ.580 కోట్లతో చేపట్టి.. 48 శాతం పనులను ఇప్పటికే పూర్తి చేశాం. అమృత్ పథకం కింద నెల్లూరు పట్టణంలో వర్షపు నీరు పారుదల కాలువల నిర్మాణానికి రూ.82 కోట్లను వెచ్చించనున్నాం. నెల్లూరు కేంద్రంగా 1644 చ.కి.మీల విస్తీర్ణంలో 19 మండలాల్లోని 145 గ్రామాలు, చిత్తూరు జిల్లలోని 2 మండలాల్లోని 11 గ్రామాలను కలుపుతూ నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ(నుడా) ఏర్పాటు చేశాం.

వైద్యంపై.. ధీమా: జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా వివిధ కార్యక్రమాలకు రూ.3.20 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 19,760 మందికి.. రూ.55 కోట్ల మొత్తంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాం.

పేదలకు కార్పొరేట్ విద్య: రాష్ట్రంలో మొదటి సారిగా జిల్లాలో 173 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 8, 9 తరగతులు చదువుతున్న చదువుతున్న 8,500 మంది విద్యార్థులకు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం కోసం వేసవిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. ఈ ఏడాది విద్యానామ సంవత్సరంగా ప్రకటించాం. దీని ద్వారా జిల్లాలోని 398 ప్రభుత్వ పాఠశాలల్లోని 21,750 మంది పదో తరగతి విద్యార్థులను ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దటం.. 10/10 గ్రేడులు ఎక్కువగా సాధించే దిశగా కసరత్తు చేస్తున్నాం.

ఇంకా ఎన్నో చేస్తున్నాం: నెల్లూరు మండలం మొగళ్లపాలెం దగ్గర రూ.10 కోట్లతో మల్టీ పర్పస్ ఇండోర్ క్రీడా మైదానాన్ని నిర్మిస్తున్నాం. జులై ఒకటో తేదీ నుంచి వనం-మనం కార్యక్రమంలో జిల్లాలో 1.40 లక్షల మొక్కలను నాటించాం. ప్రధాన మంత్రి మేకిన్ ఇండియా నినాదంతో జిల్లాలో వివిధ పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నాం. చెన్నై-విశాఖ, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక నడవలు.. తీరప్రాంత ఉపాధి జోన్ ద్వారా భారీ ఉపాధి అవకాశాలను కల్పించటానికి చర్యలు చేపట్టాం.

స్వదేశీ దర్శన్ పథకం కింద తీరప్రాంత పర్యటక అభివృద్ధి కోసం రూ.60 కోట్ల వ్యయంతో నెల్లూరు చెరువు, మైపాడు, కొత్తకోడూరు, రామతీర్థం, ఇసుకపల్లె, నేలపట్టు, ఆటకానితిప్ప, వేనాడు, బీవీపాలెం, ఇరక్కం దీవుల అభివృద్ధి పనులు చేపట్టాం.

పోలీసు శాఖలో పంద్రాగస్టు వేడుకలు

బంగ్లాలో జెండా ఎగురవేసిన ఎస్పీ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : స్వాతంత్య్ర దిన వేడుకలు పోలీసు శాఖలోని పలు విభాగాల్లో ఘనంగా జరిగాయి. పోలీసు, ఏసీబీ, జైలు, ఇంటెలిజెన్సు, తదితర విభాగాల్లో జెండా ఎగుర వేసి వందనం సమర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు పీహెచ్‌డీ రామకృష్ణ తన బంగ్లాలో, జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ శరత్ బాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరభద్రుడు, డీఎస్పీలు, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని దర్గామిట్టలోని అవినీతి నిరోధక శాఖలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసీబీ డీఎస్పీ పరమేశ్వరరెడ్డి జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సీఐలు శివకుమార్‌రెడ్డి, శ్రీహరి, పీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్పీ బంగ్లాలో జెండా వందనం చేస్తున్న ఎస్పీ రామకృష్ణ

న్యాయశాఖ ఆధ్వర్యంలో వేడుకలు

నెల్లూరు (లీగల్) : 71వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా న్యాయస్థానం ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డి. ఫణి, ఆర్. రోజారెడ్డి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమాల్లో న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కుడుముల రవికుమార్, సీనియర్ న్యాయమూర్తులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, మెజిస్ట్రేట్లు, న్యాయవాదులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగుర వేస్తున్న అదనపు ఎస్పీ శరత్ బాబు

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన



సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు..వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు..శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు.

ఈనాడు,తిరుపతి



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ కొడుతున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

క్రీడాకారులకు అవార్డులు


క్రీడాకారులతో డీఎస్‌డీవో పీవీ రమణయ్య

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు అందజేశారు. యోగాలో అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన జ్యోష్ణవి, సాఫ్ట్‌బాల్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న భువి, తేజశ్వి, బీసీసీఐ అంపైరింగ్‌లో ప్రతిభ కనబరిచిన విజయ పాల్‌ను ప్రశంసించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో పీవీ రమణయ్య వీరిని అభినందించారు.

మనదేశం ఆధ్యాత్మిక భాండాగారం


మాట్లాడుతున్న గురూజీ నజీర్‌బాష

నెల్లూరు, బారకాస్, న్యూస్‌టుడే: మన దేశం ఆధ్యాత్మిక భాండాగారమని ఈ పుణ్య భూమిలో పుట్టడమే అదృష్టమని గురూజీ, స్టేట్‌బ్యాంక్ అధికారి నజీర్‌బాష అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మూలాపేట శివగిరికాలనీలోని సత్యసాయి ధ్యానయోగ మండలిలో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దలు, చిన్నారులు భగవద్గీతలోని మధురమైన శ్లోకాలను ఆలపించారు. అనంతరం గురూజీ మాట్లాడుతూ ప్రతి కులం, ప్రతి మతం వారు ఆ భగవంతుని బిడ్డలని చెప్పారు. ద్వేషం, స్వార్థం, కోరికలు త్యజించి ఎవరైతే సాధన చేస్తారో వారే పరమాత్ముని వద్దకు చేరుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్ల గుప్త, యోగాచార్యులు చంద్రశేఖర్ తదితర ప్రముఖులు హాజరై మాట్లాడారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ పోర్క్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Z — **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO — ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం



రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని చిత్తూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్ లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ

వర్షాభావ పరిస్థితుల్లో మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు. వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన పంటలో ఆకులు ముడుచుకుంటాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రాములు మల్టి-'కె' కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలోకలిపి పైరుపై పిచికారి చేయాలి.

గది వెనుక నా సామి!



నాయుడుపేటలో సీజ్ చేసిన దుకాణం




సమీప పొలాల్లో మద్యం తాగుతున్న మందుబాబులు

స్వాతంత్ర్య దినోత్సవాన మద్యం అమ్మకాలు నిషేధం. ముందురోజే అధికారులు మద్యం దుకాణాలు, బార్లను మూసేసి సీజ్ చేస్తారు. ఇది ఏటా జరిగే తంతు. అందుకే మద్యం వ్యాపారులు దురాలోచన చేసి ముందుగానే మద్యం సీసాలను రహస్య ప్రదేశానికి తరలించారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్యదిన వేడుకలు ఓవైపు జరుగుతుంటే.. కనీసం దేశభక్తి మచ్చుకైన లేని కొందరు మరోవైపు మద్యాన్ని విక్రయించారు. నిబంధనలను గాలికొదిలేసి మద్యం దుకాణాల వెనుక అమ్మకాలు కొనసాగించారు. నాయుడుపేట, ఆత్మకూరు పట్టణంలో అడ్డూఅదుపూ లేకుండా మద్యం విక్రయాలు జరిగాయి. మనుబోలులోని ఓ హెయిర్ సెలూన్ దుకాణంలో 8, ముత్తుకూరు మండలంలోని నేలటూరు జెన్‌కో ప్రాజెక్టు పరిధిలోని ఓ మద్యం గొలుసు దుకాణంలో 28 మద్యం సీసాలను పట్టుకున్నారు. ఉదయగిరిలో అక్రమంగా మద్యాన్ని విక్రయించారు. ఒక్కో సీసాపై రూ.60 వరకు అధికంగా పెంచేసి విక్రయించారు. నెల్లూరు నగరంలోనూ స్టోన్‌హౌస్‌పేట సమీపంలో కొందరు మద్యంప్రియులు సమీప దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి తాగారు. ప్రధాన రోడ్డు వెంబడే మద్యం సీసాలు, గ్లాసులు పడేశారు. మొత్తంగా జిల్లాలో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి.

– న్యూస్‌టుడే, నాయుడుపేట, స్టోన్‌హౌస్‌పేట





పెళ్లకూరు తాళ్వాయిపాడులో ఓ దుకాణం వెనుక.. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఓ దుకాణం వద్ద ఖాళీ మద్యం సీసా, గ్లాసు

సీఐఎస్ఎఫ్ భద్రత భేష్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీహరికోటకు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు కంటికి రెప్పలా రక్షణ కాస్తున్నాయని షార్ సంచాలకుడు కున్హికృష్ణన్ అన్నారు. శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఏడాదిలో షార్ నుంచి 104 ఉపగ్రహాలను ఒకే రాకెట్ ద్వారా నింగిలోకి పంపి చరిత్ర సృష్టించామన్నారు. జీఎస్ఎల్‌వీ మార్క్-3 రాకెట్‌ను కూడా విజయవంతంగా నింగిలోకి పంపుతామన్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష పాఠశాల మైదానంలో సీఐఎస్ఎఫ్ దళాలు చేసిన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మోటారుసైకిల్ విన్యాసం, సాహస క్రీడలు, కరాటే తదితరాలు ఎంతో అలరించాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ముచ్చట గొలిపాయి. కార్యక్రమాల్లో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ వీకే దూబే, షార్ ఉన్నత అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఉత్తమ పరేడ్ కమాండర్‌గా జీబీ ఎల్ఎన్‌రావు డైరెక్టరు నుంచి జ్ఞాపికను అందుకున్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న శ్రీహరికోట సంచాలకుడు కున్హికృష్ణన్

అపాచీలో మరో రెండు ఉత్పత్తి యూనిట్లు

మాంబట్టు(తడ), న్యూస్‌టుడే: తడ మండలం మాంబట్టు ప్రత్యేక ఆర్థిక మండలిలోని అపాచీ పరిశ్రమలో నెలకు 20 లక్షల జతల బూట్ల తయారీ లక్ష్యంగా మరో రెండు కొత్త ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటుచేసే యోచనలో ఉన్నామని ఆ సంస్థ జీఎం గెవిన్ చాంగ్ పేర్కొన్నారు. పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త యూనిట్ల ఏర్పాటు వల్ల మరో వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం నెలకు 10 లక్షల జతల బూట్లు ఉత్పత్తి చేస్తున్నామని, 10 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని వివరించారు. కొత్త యూనిట్ల విస్తరణతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం కొంత స్థలం అవసరం అవుతుందన్నారు. 2006లో అప్పటి ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ప్రకారం మరో 100 ఎకరాలు తమకు బదలాయించాల్సి ఉందన్నారు. ఆ మేరకు సీఎంను కలిసి విన్నవించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇటీవలే ఏడెకరాల్లో లెదర్ పార్కును రూపొందించామని తెలిపారు. కార్మికుల పిల్లల్లో మానసిక వికాసానికి వరల్డ్ క్లాస్ కిండర్‌గార్డెన్‌ను మరో రెండెకరాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం తమకు 314 ఎకరాలు కేటాయించిందని, అందులో ఒప్పందం ప్రకారం 100 ఎకరాలను అప్పట్లో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. తదుపరి బదలాయించాల్సిన మరో వంద ఎకరాలను రెండో విడతగా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో అపాచీ ప్రతినిధులు ముత్తు, రాజారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అపాచీ జీఎం గెవిన్‌చాంగ్

రాజ్యాధికారమే లక్ష్యం : ఇంగిలాల

తిన్నెలపూడి(కోట), న్యూస్‌టుడే : 2024 నాటికి దేశ స్థాయిలో రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇండియన్ సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఇంగిలాల రామచంద్రరావు పేర్కొన్నారు. కోట మండలం తిన్నెలపూడిలో మంగళవారం సాయంత్రం సమాయత్త సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజ్యాధికారంలోకి రావడంలేదన్నారు. దీంతో స్వాతంత్ర్యం వచ్చినప్పటికి పేదలకు మాత్రం అభివృద్ధి ఫలాలు అందడంలేదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అణగారిపోతున్నారని తెలిపారు. దశలవారీగా పార్టీని జాతీయ స్థాయిలోకి తీసుకువెళ్లి ఓట్లు, సీట్లు శాతం పెంచుకుంటూ పని చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బలహీన, మైనార్టీలు ఐక్యంగా పని చేస్తే రాజ్యాధికారం వస్తుందన్నారు. త్వరలోనే గూడూరు నియోజకవర్గ స్థాయిలో కోటలో మళ్లీ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యర్రబోతు సుబ్రహ్మణ్యం, నాయకులు పుచ్చలపల్లి కోటయ్య, యశ్వంత్, గౌతమ్, సధర్మ, నాగరాజు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇండియన్ సోషలిస్టు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంగిలాల రామచంద్రరావు

జిల్లా మార్క్‌ఫెడ్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎండీ

వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్ర మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వై.మధుసూదన్‌రెడ్డి మంగళవారం నెల్లూరు వచ్చారు. ఆయన తిరుపతిలో జరిగిన వేడుకల్లో పాల్గొని అక్కడి నుంచి ఒంగోలు వెళుతూ నెల్లూరులో కొద్దిసేపు ఆగారు. నగరంలోని మార్క్‌ఫెడ్ కార్యాలయాన్ని పరిశీలించారు. పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొని ఉంటడంతో అధికారులను సున్నితంగా మందలించారు. పసుపు కొనుగోలు వ్యవహారంలో చోటుచేసుకున్న అక్రమాల వ్యవహారంపై కార్యాలయంలోని ఫైల్స్‌ను పరిశీలించినట్లు సమాచారం. వెంకటేశ్వరపురంలోని సీడబ్ల్యూసీ గోదాముల్లోని పసుపు నిల్వలను కూడా తనిఖీచేసినట్లు తెలిసింది. ఆయన బుధవారం ఒంగోలులో జరిగే జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ సంజీవరెడ్డి కుమార్తె వివాహవేడుకలో పాల్గొనేందుకు వెళ్తున్నారని సమచారం. కానీ ఆయన జిల్లాకు వచ్చిన విషయాన్ని అధికారులు ముందుగా బహిర్గతం చేయలేదు.

కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రక్తదానం

నెల్లూరు (వైద్యం),న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నగరంలోని వినాయక హాలు ఎదురుగా ఉన్న ఆ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ శిబిరాన్ని ఔషధ నియంత్రణాధికారి సురేష్‌బాబు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మురళీలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా 90 మంది వరకూ పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్త యూనిట్లను పెద్దాసుపత్రి రక్తనిధి వైద్యులు సేకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, కోశాధికారి ప్రదీప్‌లు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కావలికి చెందిన నవీన్ ఏజెన్సీ నిర్వాహకులు సురేష్, కెమిస్ట్, డ్రగ్గిస్టులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఔషధ నియంత్రణ అధికారి సురేష్‌బాబు, అసోసియేషన్ సభ్యులు



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: 11 సెప్టెంబరు
★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

ఉద్యోగాలు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562
★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:**
★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ **చివరి తేదీ: 5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: www.ibps.in

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: 11 సెప్టెంబరు

వెబ్‌సైట్: nitrkl.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.
★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
★ మెస్ సూపర్‌వైజర్ - 1.
★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ **చివరి తేదీ: 2 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెటిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **చివరి తేదీ: 31 ఆగస్టు**

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ **చివరి తేదీ: 11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: **22 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?
1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?
1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$
1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$
1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$
1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?
1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?
1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?
1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?
1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?
1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S
Conclusions
I. A < S: Not True
II. A = S: Not True

(2-3):
C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions
I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions
I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):
P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions
I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions
I. C < S: Not True II. C = S: Not True
C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.
$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$
$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$
$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$
$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$
$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.
$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.
9. C lives immediately above D's floor.
10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.
12. Harsh likes Pointer pen.
13. Harsh likes Fastrack watch.
14. Harsh likes Swift car.
15. Veena likes Titan watch.
16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.
Therefore, it is possible to send different types of letters on the same subject.
17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.
18. Clearly, both the assumptions are implicit in the statement.
19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.
From statement I:
Leap Year between 2005 and 2011 was 2008.
From statement II:
2012 - 4 = 2008 and 2008 was a Leap year.
20. From statement I:
Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.


(21-25):
Q R T X U P W V S
Left ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ Right

21. V sits seventh to the right of Q.
22. Q and S are seated at two extreme ends of the line.
23. Three persons - T, X and U - are seated between R and P.
24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.
25. Seventh from the left ⇒ W
Fifth from the right ⇒ U
P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.
N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.
Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.
S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.
M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.
27. N attended Seminar in Madrid on Saturday.
28. P attended Seminar in Seoul on Friday.
29. The combination Thursday - O - Paris is correct.
30. R attended Seminar in New York on Monday.
M attended Seminar exactly between R and S.
P attended Seminar in Seoul on Friday.
31. The inference is definitely false. An example cannot support the inference.
32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.
33. Clearly, the inference is definitely true.
34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.
35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.
36.



I. ✔ ✕ II. ✕ ✔
Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)





ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం


ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!





తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

షష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి



జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?






బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?





సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16



తారు లేపేసి ఇలా వదిలేశారు..

అధికారులు మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారు. కాసుల యావలో పడి విధులు మరిచిపోతున్నారు. గుత్తేదారులతో కుమ్మక్కై జేబులు నింపుకుంటున్నారు. దీంతో నిబంధనలు మరిచిపోతున్నారు. దీన్ని గుత్తేదారులు అవకాశంగా తీసుకొని ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. ఫలితంగా మూన్నాళ్లముచ్చటగా మారుతున్నాయి. పూర్తయినా కాకమునుపే రూపుకోల్పోతున్నాయి. ఇలాగే ఉంది జాతీయ రహదారి నిర్మాణ పనులు. ఈ రహదారిపై నిత్యం వాహనాలు పరుగులు పెడుతుంటాయి. ప్రమాదాలు జరగకుండా ప్రమాణాలు మేరకు నిర్మించాల్సి ఉంది. కానీ గుత్తేదారులు ప్రమాణాలకు విరుద్ధంగా చేస్తున్నారు. అందుకు నిదర్శనమే జాతీయ రహదారిపై నిర్మిస్తున్న వంతెనల అనుబంధ రహదారుల పనులు.

అడిగే వారు లేరనేగా..!

అడ్డదిడ్డంగా జాతీయ రహదారి పనులు

బిట్రగుంట, న్యూస్‌టుడే

నాణ్యతే కాదు పనులు సకాలంలో చేయకపోయినా అడిగేవారు లేరని గుత్తేదారులు బరితెగిస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆకాశ వంతెనలు పనులు నత్తనడకన సాగుతున్నాయి. వీటికి అనుబంధంగా నిర్మిస్తున్న రహదారులైతే మరింత అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో ఇవి ప్రమాదాలకు మారుపేరుగా నిలుస్తున్నాయి. రహదారులు చక్కబెట్టకముందే టోల్ ఫీజు పేరుతో వాహనచోదకులు, ప్రయాణికుల నుంచి వసూలుచేస్తున్నారు. టోల్‌ఫీజు వసూలులో చూపిస్తున్న శ్రద్ధ రహదారి నిర్మాణ పనుల్లో చూపించడం లేదు. కావలి రూరల్ మండలంలోని ముసునూరు సమీపంలో జాతీయ రహదారి ఆకాశవంతెన పనులు జరుగుతున్నాయి. అక్కడ ఇరువైపులా అనుబంధ రహదారులు పనులు కూడా ఇటీవలే చేపట్టారు. కావలి నుంచి వంతెన వెలుపలకు వచ్చి నెల్లూరు వైపు వెళ్లేందుకు వేసిన రహదారి బీటలు వారింది. అడుగడుగునా పగుళ్లిచ్చింది. తారు రహదారికి కూడా బీటలు ఏర్పడాయి. ఈ రహదారి నిర్మాణంలో నిబంధనలకు నీళ్లొదిలారు. నిబంధనల ప్రకారం.. రహదారి నిర్మాణంలో అడుగు భాగం నుంచి ప్రతి లేయర్ రోలింగ్ చేసి నాణ్యంగా చేయాలి. ఈవిధంగా పనులు చేపట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేసినా ఫలితం ఉండడం లేదు. మూన్నాళ్లకే మళ్లీ అధ్వానంగా తయారవుతోంది. రహదారి బాగుందని వేగంగా వచ్చే వాహనాలు వంతెన ఎగువ, దిగువ ప్రాంతాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిసార్లు ప్రాణాలు కోల్పోతున్నారు. అక్కడే రహదారి అంచులు పైభాగాన ఏర్పాటు చేయాల్సిన బోర్డు దిగువున ఉంది. అది ఏమిటని వాహనచోదకుడు గమనించే లోపు అదుపుతప్పి చెరువులో పడే అవకాశం ఉంది. గౌరవరం వద్ద పరిస్థితి గమనిస్తే పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. కావలికి వెళ్లే వాహన చోదకులకు గ్రామంలోకి వెళ్లే అనుబంధ రహదారిపై చుక్కలు కనిపిస్తున్నాయి. రహదారిని అభివృద్ధి చేయాలనే లక్ష్యమేమో కాబోలు యంత్రాలతో ఒక లేయర్ తారును తొలగించారు. ఆ గాళ్లలో పద్ద ద్విచక్రవాహనాలు, కార్లు కుదుపులకు గురై అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ దయనీయ స్థితి నుంచి కాపాడాలని ప్రయాణికులు, వాహనచోదకులు వేడుకుంటున్నారు.



పగుళ్లిచ్చిన రహదారి



ఇక్కడ వాహనాలు అదుపుతప్పుతున్నాయి



ఈ బోర్డువైపు చూస్తే చెరువులోకి చేరాల్సిందే.

తీరంవాసుల సమస్యలను పట్టించుకోవాలి : డీసీసీ అధ్యక్షుడు

దుగరాజపట్నం, కొండూరుపాలెం (వాకాడు), న్యూస్‌టుడే : జిల్లాలోని తీర ప్రాంతాల్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పట్టించుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన వాకాడు మండలంలోని దుగరాజపట్నం, కొండూరుపాలెం గ్రామాల్లో పర్యటించారు. కొండూరుపాలెంలో జరుగుతున్న ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతాల్లో మత్స్యకారులు చేపలు ఎండబెట్టుకొనేందుకు ప్లాట్‌ఫారాలు లేవని, జెట్టీ నిర్మాణాలను చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సముద్రంలో వేట సాగించే మత్స్యకారులకు జిల్లాలోని కృష్ణపట్నం ఓడరేవు వారు ఆంక్షలు విధించడం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులు అందరికీ ప్రభుత్వం పక్కాగృహాలను మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుగరాజపట్నం ఓడరేవును వెంటనే మొదలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వాకాడు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వాకాడు మండల అధ్యక్షుడు దేవారెడ్డి సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఈ వ్యక్తి వివరాలు తెలిస్తే సమాచారమివ్వండి'



పొట్లూరి చినఅంకయ్య

అవనిగడ్డ, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కలిగిరి మండలం రావులకొల్లు గ్రామానికి చెందిన పొట్లూరి చిన అంకయ్య (30) 2017 జూన్ 2న కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామంలో తన భార్యను కత్తితో నరికి చంపి, ఏడేళ్ల కొడుకుని తీసుకుని వచ్చి కృష్ణా జిల్లా దివిసీమలో తలదాచుకుంటున్నట్లు సమాచారం వచ్చిందని కొండాపురం ఎస్‌ఐ బి.రమేష్‌బాబు చెప్పారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. దివిసీమ పరిధిలోని అవనిగడ్డ, కోడూరు మండలాల్లో ఆయన ఉన్నట్లు సమాచారం వచ్చిందని చెప్పారు. చిన అంకయ్య ఫొటోని పత్రికలకు విడుదల చేశారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు బి.రమేష్‌బాబు, ఎస్ఐ, కొండాపురం, నెల్లూరు జిల్లాకు 94407 00014, కలిగిరి సీఐ నెం.94407 96373కి ఫోను ద్వారా తెలియజేయాలని కోరారు.

కుక్కలదాడి : చుక్కల దుప్పి మృతి

చేడిమాల(చిల్లకూరు), న్యూస్‌టుడే : చిల్లకూరు మండలంలోని చేడిమాల సమీపంలో అటవీ ప్రాంతంలోంచి చుక్కల దుప్పి మంగళవారం జనారణ్యంలోకి వచ్చింది. దానిని కుక్కలు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందింది. సమాచారం అందుకొన్న అటవీశాఖ బీట్ అధికారి వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి ఖననం చేశారు.

చాకలకొండలో డిజిటల్ క్లాసులు ప్రారంభం

వింజమూరు, న్యూస్‌టుడే : చాకలకొండ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఎంఈవో ఇ.మాలకొండరావు డిజిటల్ క్లాసులు ప్రారంభించారు. గ్రామస్థులు, దాతల సహకారంతో కంప్యూటర్, ప్రొజెక్టర్ అందజేయగా తొలిసారిగా ఎక్కడా లేని విధంగా ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠ్యాంశాలను దృశ్యరూపకంగా బోధించడం వల్ల విద్యార్థులకు త్వరగా హత్తుకుంటుందన్నారు. సులువుగా అర్థం చేసుకుంటారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు డి.సంధ్య, సర్పంచ్ బి.రత్నమ్మ, ఉప సర్పంచి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి జి.రమణారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, కొండలరావు, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు వీవీ శేషయ్య, మోహన్‌రెడ్డి, ఖాదర్‌బాషా, గ్రామస్థులు పాల్గొన్నారు.

భావితరాలకు శ్రీకష్ణతత్వమే శరణ్యం



ఉపన్యసిస్తున్న కోట కృష్ణమూర్తి స్వామి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: భావితరాలకు శ్రీ కృష్ణ తత్వమే శరణ్యమని ప్రముఖ ఉపన్యాసకులు, ఆధ్యాత్మిక భాస్కర కోట కృష్ణమూర్తి స్వామి పేర్కొన్నారు. బాలాజీ నగర్‌లోని సాయిదర్బార్ అద్దాల సాయిబాబా మందిరంలో మంగళవారం శ్రీ కృష్ణ జయంతి వేడుకలలో భాగంగా 'శ్రీకృష్ణతత్వం'పై ప్రవచనాన్ని అందించారు. శ్యామసుందరుని ఆశ్రయించటం ద్వారా అజ్ఞానమనే చీకటిని తొలగించుకోగలమన్నారు. ప్రేమను పంచిన శ్రీకృష్ణుని మార్గంలో పయనిస్తూ శ్రీకృష్ణ జ్యోతిని హృదయాలలో వెలిగించుకోవడమే నిజమైన కృష్ణాష్టమన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఉదయం మందిరంలో శ్రీ కృష్ణునికి, బాబాకు ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మందిర ఛైర్మన్ మధుసాయి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

జిల్లాలో పారిశ్రామిక వెలుగులు

18 భారీ పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూ | నిరుద్యోగ యువతకు మెండుగా ఉపాధి



పరిశ్రమలు

న్యూస్‌టుడే, స్టోన్‌హౌస్‌పేట

జిల్లాలో పారిశ్రామిక వెలుగులు విస్తరిస్తున్నాయి.. సువిశాల తీర ప్రాంతం.. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు.. నీటివనరులు.. ఇలా అనేక అనుకూలతలు వెరసి జిల్లా పారిశ్రామికాభివృద్ధి చెందుతోంది. పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు పెరుగుతుండటంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా కృష్ణపట్నం పోర్టు, థర్మల్ పవర్ ప్లాంట్లు, ఆయిల్ ఫ్యాక్టరీలు, అపాచీ, గ్రీన్‌టెక్ తదితర 21 మెగా పరిశ్రమలు ఇప్పటికే కొనసాగుతున్నాయి. వీటికి రూ.39,053.55 కోట్లు పెట్టుబడులు రాగా 34,402 మందికి ప్రత్యక్షంగా, 18,689 మంది పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి పొందుతున్నారు. పెద్ద, మధ్య తరగతికి సంబంధించి 48 పరిశ్రమలు ఉండగా వీటి ద్వారా రూ.1378.76 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 13,304 మందికి ఉద్యోగాలు లభించాయి. చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 30,869 ఉండగా దీనికి సంబంధించి రూ.434.51 కోట్లు పెట్టుబడులు, 1,28,429 మందికి ఉపాధి అవకాశాలు కలిగాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్‌ఎంఈడీ) పరిశ్రమలకు సంబంధించి రూ.37,227.17 లక్షలు పెట్టుబడులు రాగా 10,572 మందికి ఉపాధి లభించింది.

మరో 50 భారీ పరిశ్రమలకు అవగాహన ఒప్పందాలు

2016-17 ఏడాదిలో విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో జిల్లాలో 50 వరకు భారీ పరిశ్రమల ఏర్పాటుకు వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు జరిగాయి. వీటిల్లో 15 ప్రాజెక్టులు ఇప్పటికే రూ.11,568 కోట్ల పెట్టుబడితో 7 వేల మందికి ఉపాధి కల్పించి ఉత్పత్తులను ప్రారంభించాయి. మరో 3 ప్రాజెక్టులు త్వరలో ప్రారంభంకానున్నాయి. ముత్తుకూరు మండలం పంటపాళెంలో క్రిబ్‌కో, కోట మండలం కొత్తపట్నంలో మెగా ఫుడ్‌పార్కు, మరికొన్ని చోట్ల 32 ప్రాజెక్టులు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. జిల్లాలో సెంబ్ కార్ప్ గాయత్రీ పవర్ లిమిటెడ్, గమేషా రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే రెండు మెగా ప్రాజెక్టులు రూ.10,862 కోట్లు పెట్టుబడితో పనిచేస్తున్నాయి. బీఎంఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ వంటి భారీ పరిశ్రమలు ప్రారంభమై 3,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాయి. 2016-17కు సంబంధించి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగంలో రూ.196.17 కోట్ల పెట్టుబడులతో 234 యూనిట్లు ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా 6,875 మందికి ఉపాధి లభించింది. 2017-18 ఏడాదిలో రూ.310 కోట్ల పెట్టుబడితో 373 పరిశ్రమల స్థాపన, తద్వారా 6,230 మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల శాఖ పనిచేస్తోంది. నూతనంగా రాబోయే భారీ పరిశ్రమల ఏర్పాటు జరిగితే రూ.1,20,126.53 కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయి. 50 వేల మంది వరకు ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇలా ప్రభుత్వ లక్ష్యం మేరకు పరిశ్రమలు ఏర్పాటు జరిగితే రాబోయే రోజుల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభించే అవకాశాలున్నాయి.



పారిశ్రామిక కేంద్రంగా జిల్లా అవతరణ

– శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమలశాఖ, జీఎం



రానున్న రోజుల్లో పరిశ్రమలకు కేంద్రంగా జిల్లా అవతరించనుంది. ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. విశాఖ- చెన్నై, చెన్నై- బెంగళూరు నడవలు జిల్లా పారిశ్రామికాభివృద్ధికి దోహదపడనున్నాయి. మరో వైపు భారత ప్రభుత్వం ప్రతిపాదించిన కోస్టల్ ఎంప్లాయిమెంట్ జోన్ రాకతో జిల్లాలో ఉద్యోగాల కల్పనకు మరిన్ని అవకాశాలు కలగనున్నాయి.

చిన్నారుల వందనం



స్వతంత్రం సంబరం అంబరం



మాతుఝే సలాం!

శాంతికాముకులం



నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో కపోతాలను ఎగురవేస్తున్న మంత్రి, కలెక్టరు, ఎస్పీ..



సాయుధ దళాల కవాతు



వేడుకలకు హాజరైన నేతలు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి , బీద రవిచంద్ర, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు

స్వాతంత్ర్య సంబరాలు మంగళ వారం జిల్లాలో అంబరాన్ని తాకాయి. యువతీయువకులు త్రివర్ణ పతకం బ్యాడ్జీలు ధరించారు. పాఠశాలల్లో ఉదయాన్నే జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఇన్‌ఛార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. నాటి వీరుల త్యాగాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి ఫలాలను తెలియజేస్తూ వివిధ శాఖల శకటాలను ప్రదర్శించారు. బాలలు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. వీరుల వేషధారణలతో పాటు బాలబాలికలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

–న్యూస్‌టుడే, నెల్లూరు

భారత మాతకు జేజేలు





సంప్రదాయ చిహ్నాలం



నెల్లూరు : పోలీసు కవాతు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు

సంస్కృతి వారసులం







మా పథం.. భారతీయం



